

2లో

జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన పిటిసి డిఎస్పీ


RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

ఎప్రియల్ : 16 బుధవారం సంపుటి : 29 సంచిక : 87


# ఆయనొచ్చాడన్న అక్కసుతో...

## రెండు క్వింటాల పూలు పెద్ద కాలువ పాలు....!




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్ 15):

త్రిపురాంతకం మండలం యల్లంపల్లి గ్రామం లో ఒక ఫంక్షన్ కి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ సోమ వారం వస్తున్నారని తెలుసుకొని ఎల్లంపల్లి గ్రామంలో ఉన్న వైఎస్సార్సీపీ కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే కి భారీ గా స్వాగతం పలకాలి అని 2 క్వింటాలు పూలు,, బాణాసంచా డీజే బాక్స్ లు ఏర్పాటు చేసుకున్నారు.చివరికి గతంలో ఇక్కడ వెలగపెట్టిన ఒక పెద్దమనిషి ఫంక్షన్ కి వచ్చే సరికి ఎమ్మెల్యే రాలేదు.. ఆ వచ్చిన పెద్ద మనిషిని చూసిన కోపం తో ఊగి పోయిన వైసీపీ కార్యకర్తలు, డీజే ఆటో రిటర్న్ పంపించి, తెచ్చిన 2 క్వింటాలు పూలు, బాణాసంచా అన్ని గోతాలలో పెట్టి పెద్ద కాలువ లో పడేసారు. కొసమెరుపు ఏంటి అంటే నియోజకవర్గం లో గ్రూపులు పెట్టి నియోజకవర్గం లో వైకాపాను నాశనం చేసి,ముఖ్యంగా త్రిపురాంతకం మండలంలో అందరు బతికే వున్నారా అని చూడటానికి వచ్చారా అని జనాలు తిట్టు కోవటం జరిగింది.. దేనికి వస్తున్నాడో......పార్టీ ని బాగుపడ నివ్వడు సర్వ నాశనం చేసే దాక అంటూ జనాలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

2లో

# ఇంటర్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఏప్రిల్ 15):

ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాల్లో గిద్దలూరు నియోజకవర్గ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభ కనపరచినందుకు గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. విజయవాడలోని ప్రముఖ కార్పొరేట్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న గిద్దలూరు కు చెందిన యశ్వంత్ నాయక్ ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ఏంపీసీ విభాగంలో 470 కు 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించగా, యస్.డి.అశ్రీష 466 మార్కులతో రెండవ ర్యాంకు సాధించింది, అలాగే గిద్దలూరు సాహితీ జూనియర్ కాలేజీ కి చెందిన బి. సాయి మోహిత 465 మార్కులతో మూడవ ర్యాంకు సాధించగా, అదే కాలేజీ కి చెందిన వెంకట భార్గవి శ్వేత బైపీసీ విభాగంలో 440 మార్కులకు 433 మార్కులు సాధించారు. రాష్ట్ర స్థాయిలో గిద్దలూరు కు గుర్తింపు తెచ్చిన వీరందరికి ముత్తుముల అభినందనలు తెలిపారు.

# అగ్ని ప్రమాదాల నివారణా చర్యలపై అవగాహన



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్15): అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మార్కాపురం పట్టణం లోని సుందరయ్య కాలనీ నందు మార్కాపురం అగ్ని మాపక సిబ్బంది అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది.అక్కడి ప్రజలకు గృహములలో జరుగు ప్రమాదాలపై అవగాహన కల్పించి నివారణ చర్యలు గురించి వారికి తెలియ జేయడం జరిగింది.గృహములలో సంభవించు గ్యాస్ లీకేజ్ ఫైర్‌ల గురించి అవగాహన కల్పించి, వాటిని ఏ విధంగా నివారించాలో వారికి తెలియజేయడం జరిగింది.ఈ సంద ర్భంగా గృహిణులకు ప్రజలకు రాత్రి నిద్రించే సమయం, పనులపై వేరే ఊర్లకు వెళ్లే సమయంలో గ్యాస్ రెగ్యులేటర్ ఆఫ్ చేయాలని, ఇంట్లోని విద్యుత్ బోర్డు స్విచ్ లు ఆపి వేయాలని అవగాహన కల్పించారు. అనంతరం రైల్వే స్టేషన్ నందు అక్కడికి ప్రజలకు అగ్ని ప్రమాదాలు నివారణ చర్యలపై కరపత్రాలను పంచడం జరిగింది.

# అట్టహాసంగా ఎపి బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారం

## - అధ్యక్షులు గా సతీష్ శర్మ,, కార్యదర్శి గా మనోహర్

## - అతిరథ మహారథుల కు సత్కారం







(అగ్ని ప్రతినిధి, ఏలూరు) ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య (ఎపిబిఎస్ఎస్ఎస్) రాష్ట్ర నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం మంగళవారం ఏలూరు పట్టణంలోని ఫ్లావర్ ప్లాజా లో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కమిటీ అధ్యక్షులు గా కోనేరు సతీష్ శర్మ, ప్రధాన కార్యదర్శి గా మనోహర్, కోశాధి కారి గా పులిపాక ప్రసాద్, అడ్వైజరీ బోర్డు చైర్మన్ గా సత్యవాడ దుర్గా ప్రసాద్ లు ప్రమాణ స్వీకారం చేశారు. పలు విభాగాల కమిటీలు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో భాగంగా పలు రంగాల్లో ప్రముఖులైన వారికి ఉగాది పురస్కారాలు పేరు తో ఘనంగా సత్కరించారు.రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన పిటిసి డిఎస్పీ

**మొదటి పేజి తరువాయి**

అగ్నిన్యూస్,ఒంగోలు(ఏప్రిల్15): సాధారణ బదిలీలో భాగంగా ఒంగోలు పోలీస్ ట్రైనింగ్ కాలేజీకి నూతన డిఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన యం.బాలసుందర రావు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్పీకి జిల్లా ఎస్పీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. బాలసుందర్రావు గతంలో మార్కాపురం డిఎస్పీగా కూడా ఆయన విధులు నిర్వహించారు.

## ఆయనొచ్చాడన్న అక్కసుతో... రెండు క్వింటాల పూలు పెద్ద కాలువ పాలు....!

**మొదటి పేజి తరువాయి**

నియోజకవర్గం మారిన బుద్ధి మారలేదు.. యర్రగొండపాలెం నియోజకవర్గం మీద దేనికి అంత కక్ష, ముఖ్యంగా త్రిపురాంతకం మండలం మీద ఈ క్షుద్ర రాజకీయం ఏంది అనుకుంటున్నారు.. పార్టీ నాయకులు, కార్యకర్తలు. ప్రజలు, వైసీపీ క్యాడర్ ఇంత వ్యతిరేకిస్తున్నా పిలిపించే వాళ్ళు దేనికి పిలిపిస్తున్నారో, ఆ పెద్ద మనిషి ముసుగు వేసుకున్న వ్యక్తి దేనికి వస్తున్నాడో...అర్థం కాని సమస్య.

## గిద్దలూరు ప్రాంత వాసులకు గిన్నిస్ బుక్ లో స్థానం




అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్15): గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లో గిద్దలూరు పట్టణ యువకుడు, కే ఎస్ కొత్తపల్లి ఉపాద్యాయుడు సత్తా చాటారు.పట్టణంలోని పాండురంగారెడ్డి నగర్ కి చెందిన కాటేపోగు జైపాల్ (అభి, కేఎస్ పల్లి ఉపాధ్యాయుడు కే. సంపత్ కుమార్ గతేడు డిసెంబర్ 1వ తేదీన జరిగి న గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లో భాగంగా హలెల్ సంగీత పాఠశాల ద్వారా ప్రపంచ స్థాయిలో జరిగిన ఆన్లైన్ మ్యూజిక్ ప్రదర్శనలో 1046 మంది విద్యార్థులు ఒక గంట సమయంలో కీబోర్డు వాయించారు. ప్రపంచ రికార్డు నెలకొల్పిన ఈ బృందంలో జైపాల్ (అభి), సంపత్ కుమార్ పాల్గొనటం జరిగినది. దీన్ని గుర్తించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు ఆనంద రాజన్, హల్లెలు మ్యూజిక్ స్కూల్ స్థాపకుడు అగస్టీన్ దండంగి సర్టిఫికేట్, గోల్డ్ మెడల్ అందించారు.

# పోషణ్ పక్వాడా పై అవగాహన ర్యాలీ



అగ్నిన్యూస్,తర్లుపాడు(ఏప్రిల్15): మండలంలోని తర్లుపాడు గ్రామంలో గల ఎస్ సి పాలెంలో అంగన్వాడీ కేంద్రం వద్ద ఐసిడిఎస్ సూపర్ వైజర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు.అంగన్వాడీ కార్యకర్తలు పోషకాహారం లభించే విటమిన్లు, కలిగిన తృణదాన్యాలతో కలిగిన, ఆకు కూరలతో కలిగిన లడ్డు, పకోడీలు, బిస్కెట్స్ వంటివి ఆహారం తయారు చేసి పిల్లలకు, గర్భిణీలకు, అందజేసి ఇలాంటి ఆహారం తినాలని అవగాహన కల్పించారు. అనంతరం సూపర్ వైజర్ మాట్లాడుతూ మహిళలు, పిల్లల పోషకాహారాన్ని మెరుగు పరచడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఒక మంచి కార్యక్రమం పోషణ పక్వాడ కార్యక్రమం అని ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో 15 రోజుల పాటు ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పిల్లలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులలో పోషకాహార లోపాన్ని అరికట్టి, రక్తహీనతను తగ్గించి, తక్కువ బరువును నియంత్రించడం వంటి లక్ష్యాలను కలిగి ఉంటుందని తెలిపారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించా. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ మాధవి, అంగన్వాడీ టీచర్స్ శ్రీధర పద్మావతి, భవనం సత్యనారాయణమ్మ, ఈర్ల నాశరమ్మా, పోలేబోయిన లలిత, పులుకూరి అచ్చమ్మ మహిళలు పాల్గొన్నారు.



## బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండటానికి కృషిచేయాలి

### యంపీడీవో శ్రీనివాసులు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్15): మండలంలోని విద్యాశాఖ, ఐసీడీయస్ శాఖల సంయుక్త సమావేశం యంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా పాఠశాలలు నిర్వహించాలనీ , డ్రాపౌట్ల సంఖ్య తగ్గించాలనీ , బాలికా అక్షరాస్యత శాతం పెంచుటకు కృషి చేయాలన్నారు.తల్లిదండ్రులకు చదువు ఆవశ్యకత, బాలికా విద్యపై అవగాహనా కల్పించాలనీ,విద్యావ్యవస్థ లో ప్రభుత్వ పథకాల పై అవగాహన కల్పించాలనీ, తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి , ఐసిడియస్ అధికారులు అంగన్వాడీ కార్యకర్తలతో విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు సమన్వయం చేసుకుని 100% విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేటట్లు కృషి చేయాలన్నారు. యం ఈ ఓ 1 ఆంజనేయులు మాట్లాడుతూ మండలంలో సుమారు 908 మంది డ్రాపవుట్లు వున్నారనీ వారినీ తిరిగి పాఠశాలలలో చేర్పించుటకు తగు చర్యలు తీసుకున్నామనీ అలాగే 5 సంవత్సరాలు పై వయస్సు వారు 792 మంది వున్నారనీ వారందరినీ మన ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించుటకు అంగన్వాడీ వారితో కలసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం కూడా ప్రారంభించామన్నారు. ప్రస్తుతం అమలులో వున్న 5 రకాల పాఠశాల వ్యవస్థలపై తల్లిదండ్రులకు అవగాహనా కల్పించాలని సూచించారు. క్లస్టర్ విద్యా విధానం ప్రకారం క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు వారి పరిధిలోని ప్రాధమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని 5,9 తరగతుల విద్యార్థులు హై స్కూల్లో చేరేటట్లు చర్యలు తీసుకోవాలనీ కోరారు.మరో యంఈఓ మల్లూ నాయక్ మాట్లాడుతూ ఈనెల 21 వ తేదీ నుంచి విద్యార్థులను ప్రమోషన్ ద్వారా తరగతి లో కూర్చోనివ్వాలనీ , పాఠశాల క్యాచ్ మెంట్ ఏరియా లో పిల్లలందరినీ మన ప్రభుత్వ పాఠశాలల్లోచేర్పించాలనీ ,ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో యంపీడీవో యం ఈ ఓ లతో పాటు ఐసిడియస్ సీడీపీఓ పద్మావతీ, సూపర్ వైజర్లు సుజాత,పద్మజ , క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు , సి ఆర్ యం టీ లు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## అంగన్ వాడి, ఆశ కార్యకర్తలకు వంటల పోటీలు



అగ్నిన్యూస్,మార్కాపురం,(ఏప్రిల్15) మార్కాపురం ప్రాజెక్టు పరిధిలోని రాయవరం గ్రామం నందు మండల స్థాయిలో పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలకు,ఆశ వర్కర్లకు వంటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ బి సుశీల దేవి, అధ్యక్షురాలిగా సర్పంచ్ కే భాగ్యమ్మ పాల్గొని తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు గల వంటకాలను చేయించి తల్లులకు గర్భవతులకు బాలింతలకు అవగాహన కల్పించారు. చిరు ధాన్యాలు, తృణధాన్యాలు, మునగాకు వాటిలోని పోషకాలు గురించి తెలియజేశారు. ఆరోగ్య సిబ్బంది ఎస్ఏఎం,ఎంఏఎం పిల్లల గురించి పిల్లలు వేయించుకోవలసిన వ్యాక్సిన్ లను గురించి సకాలంలో వ్యాక్సిన్లను వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సూపర్వైజర్లు పి.లలితా సలోని, పి.అరుణ కుమారి, వై వాసవి, హెల్త్ స్టాఫ్ బి శ్రీకాంత్, టి విమల,ఎం కాశయ్య, కే విశ్రాంతమ్మ, ఏఎన్ఎం పి దానమ్మ, సిహెచ్ఓ ఆదిలక్ష్మి, ఆశా వర్కర్ పద్మ, సచివాలయం సిబ్బంది మండల పరిధిలో అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

## అక్రమంగా బాణాసంచా విక్రయిస్తే కఠిన చర్యలు



అగ్నిన్యూస్,కొమరోలు(ఏప్రిల్15): అక్రమంగా బాణాసంచా విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని సబ్ ఇన్స్పెక్టర్ జక్కుల నాగరాజు హెచ్చరించారు. ప్రధాన రహదారిలోని పలుదుకాణాలను తనిఖీ నిర్వహించారు. దుకాణాలలో అక్రమంగా అమ్మడం నేరమని దుకాణదారులకు తెలిపారు. దుకాణాలలో ఎక్కడైనా బాణాసంచాలు అమ్ముతున్నట్లు తెలిస్తే ప్రజలు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## మే 10వ తేదీన జాతీయ లోక్ అదాలత్



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్15): మే 10వ తేదీన జాతీయ లోక్ అదాలత్ గిద్దలూరు కోర్టు ప్రాంగణంలో జరుగుతుందని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ ఏ.ఓంకార్ పత్రిక ప్రకటనలో తెలియజేశారు. గిద్దలూరు కోర్టుల పరిధిలోని పోలీస్ అధికారులకు, ఎక్సైజ్ అధికారులకు మంగళవారం న్యాయమూర్తి సమీక్ష సమావేశం నిర్వహించారు. కక్షిదారులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకునేలా తగిన చర్యలు తీసుకోవలసినదిగా జడ్జి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ మాట్లాడుతూ హైబ్రిడ్ పద్ధతి ద్వారా కూడా కేసులను రాజీ చేస్తున్నామని, కాబట్టి రాజీ పడదగిన క్రిమినల్ కేసుల్లో కక్షిదారులకు అవగాహన కల్పించి ,వారి కేసులను రాజీ చేసుకొని, ఇరుపక్షాలు సంతోషముగా ఉండేటట్లు చూడాలని జడ్జి తెలియజేశారు. ఫోటో ,ఆధార్ కార్డ్ తప్పనిసరి అన్నారు. ఈ సంవత్సరం మే నెలలో జరగబోయే రెండవ జాతీయ లోక్ అదాలత్ ఇది అని ,ఎక్కువ కేసులు రాజీ చేయవలెను అని అన్నారు. సివిల్ కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భరణం కేసులు ,గృహహింస కేసులు, రాజీ చేసుకోవాలని జడ్జి తెలియజేసారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. అరుణకుమారి, కంభం ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ. కే. ప్రేమ్ కుమార్ కొమరోలు ఎస్సై జె. నాగరాజు ,గిద్దలూరు ఎస్సై పి. ఇమ్మానియేలు ,కంభం ఎస్సై బి. నరసింహారావు ,అర్ధవీడు ఎస్సై బి. సుదర్శన్ యాదవ్, రాచర్ల హెడ్ కానిస్టేబుల్ బి. సురేష్ ,కోర్టు కానిస్టేబుల్స్, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధు సూధనరావు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంపై అవగాహన ర్యాలీ




అగ్నిన్యూస్,కొమరోలు(ఏప్రిల్15):ఏప్రిల్ 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకు జరిగే పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా మంగళ వారం కొమరోలు అంగన్వాడి ఏడో సెంటర్ నందు జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో సయ్యద్ మస్తాన్, డాక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బరువు తక్కువ ఉండే పిల్లల్ని గుర్తించి పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేయడం జరిగింది. డాక్టర్ పిల్లలకి తగు సూచనలు సలహాలు వాళ్ళకి ఆరోగ్య సంబంధంగా తల్లులకు సూచించడం జరిగింది. వాళ్ళు ఎటువంటి పౌష్టిక ఆహారం తీసుకోవాలి, అవసరమైతే ఎటువంటి మెడిసిన్స్ వాడాలి, అన్నివేళలా కూడా హాస్పిటల్ లో అందుబాటులో ఉంటామని తెలియజేయడం జరిగింది. దీంతో పాటు తల్లులు పిల్లలకి ఏ రకమైన పౌష్టికాహారం పెడితే ఎట్లా పౌష్టిక విలువ లభిస్తాయి గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, పౌష్టికాహారం ఏమవుతుంది ఏ వయసు పిల్లల కి ఎంత అవసరమనేది కూడా తల్లులకి అవగాహన కల్పించడం జరిగింది. దీంతో పాటు పిల్లలకు బరువులు ఎత్తులు చూసి పిల్లల పెరుగుదల వయసుకు తగినట్టుగా ఉన్నారా లేదా ఎత్తుకు తగినట్టుగా పెరుగుతున్నారా లేదా అనేది తల్లులకు కౌన్సిలింగ్ ఇవ్వడం అనేది జరిగింది. అనంతరం పౌష్టికాహార పక్షోత్సవాలను ఉద్దేశించి భారీగా అంగన్వాడి కార్యకర్తలతో ర్యాలీ చేపట్టడంజరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వసంత కుమారి, అంగన్వాడి టీచర్, ఆయాలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదలపై విద్యార్థులకు డెమో ప్రదర్శనలు.



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్15): అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ఈసారి అగ్ని సురక్షిత భారతదేశానికి ఐక్యమవ్వండి అనే నినాదంతో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయని అగ్ని మాపక అధికారి డి మాల్యాద్రి అన్నారు. మంగళవారం యర్రగొండపాలెం పట్టణంలోని నలంద ఉన్నత పాఠశాల,చైతన్య ఉన్నత పాఠశాలలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అగ్ని ప్రమాదాల నివారణపై డెమో ప్రదర్శనలు, రిస్క్ మేనేజ్మెంట్ పద్ధతులు వివరించారు. అగ్ని ప్రమాదం సంభవించిన సందర్భంలో ఎలా స్పందించాలి. ప్రాథమిక సురక్షిత చర్యలు ఏవో అనే విషయాలపై స్పష్టమైన వివరణ ఇచ్చారు. విద్యార్థులు ప్రాక్టికల్ డెమోలో పాల్గొని రియల్ టైంలో అవగాహన పొందారు. విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై కరపత్రాలు పంపిణీ చేశారు. సాధారణంగా ప్రతి ఒక్కరు అగ్ని ప్రమాదాల ఎమర్జెన్సీ సమయంలో తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు వివరించారు. ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.విద్యార్థుల దగ్గర నుంచి పెద్దల వరకూ అందరికీ ఈ అవగాహన అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు పి ఆంజనేయులు, మల్లు నాయక్, నలంద కరస్పాండెంట్ ఎం పద్మజా ఓబుల్ రెడ్డి,డైరెక్టర్ ఎం రామకృష్ణారెడ్డి,చైతన్య ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి లక్ష్మీశ్వరి,ఎల్ఎఫ్ లు కాశి విశ్వనాధం,రవిబాబు,వెంకటేశ్వర్లు డివోపి జివి రవి,ఎఫ్ఎంలు పూర్ణచంద్రారెడ్డి, తార్యా నాయక్, కృష్ణానాయక్, ఆంజనేయులు, రాంజీ నాయక్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సేవా సంఘ రాష్ట్ర బాధ్యతల్లో మార్కాపురం వాసులు








అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్15): ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్రస్థాయి బాధ్యతల్లో మార్కాపురం కు చెందిన పలువురు నియమితులయ్యారు. మంగళవారం ఏలూరు లో జరిగిన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్రస్థాయి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కోనూరు సతీష్ శర్మ, పురోహిత విభాగం రాష్ట్ర కార్యదర్శిగా దేవులపల్లి రామ పవన్ కుమార్ శర్మ , రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా శ్రీధర సాయి సుబ్బారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా వాడేల కృష్ణ ప్రసాద్ శర్మ లచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాహ్మణ సంక్షేమం ,వారి సమస్యలపై పేద బ్రాహ్మణులకు అండగా ఉంటామని అభివృద్ధికి తోడ్పాటుగా ఉంటామని తెలిపారు.




## బీ.చెర్లో పల్లె వాసి అల్లు రెడ్డికి అరుదైన గౌరవం

### – జన సేవారత్న పురస్కార్ 2025 అవార్డు ప్రధానం

అగ్నిన్యూస్,పెద్దారవీడు(ఏప్రిల్15):మండలంలోని బీ. చెర్లోపల్లె గ్రామానికి చెందిన మాదిరెడ్డి అల్లురి రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. భారతరత్న డా.బి.ఆర్.అంబెడ్కర్ జయంతిని పురస్కరించుకుని జన సేవ సొసైటీ నిర్వాహకులు ఆదిశేషు, పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించే వారికి జన సేవా రత్న అవార్డులు, మాక్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం మొగలరాజపురం సిద్ధార్థ ఆడిటోరియంలో జరిగింది. ముఖ్య అతిథులుగా విజయవాడ వెస్ట్ ఎమ్.ఎల్.ఏ. సుజనాచౌదరి, కైకలూరు ఎమ్.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ పాల్గొన్నారు. రక్త దానాలు, బాడి బిల్డింగ్ క్రీడారంగంలో, పలు సాంస్కృతిక, స్వచ్ఛంద సేవలు నిర్వహిస్తూ యువతను ప్రోత్సాహిస్తున్న మాదిరెడ్డి అల్లూరి రెడ్డి లకు జన సేవారత్న పురస్కార్ 2025 అవార్డులను ఎమ్.ఎల్.ఏ. కామినేని శ్రీనివాస్, ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచి పలు స్వచ్ఛంద సేవా ప్రతినిధులు, కళాశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో



అగ్ని న్యూస్,పెద్దారవీడు (ఏప్రిల్ 15): దోర్నాల ఐ సి డి ఎస్ ప్రాజెక్టు పరిధిలోని పెద్దారవీడు మండలం తంగిరాల పల్లి గ్రామంలో మంగళవారం ఉదయం 10 గంటలకు పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. పెద్దారవీడు ఎంపీడీవో ఎస్ జాన్ సుందరం మాట్లాడుతూ ఆహారంలోని వైవిధ్యం, ఆరు నెలలు పుట్టిన దగ్గర నుండి ప్రతి బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం గురించి అనుబంధం పౌష్టిక ఆహారం గురించి గర్భవతులకు బాలింతలకు పోషకాహారాలు తీసుకోవడం వలన ఎంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. సిడిపిఓ కమల కుమారి మాట్లాడుతూ గర్భవతులు పోషిక ఆహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ, తల్లి ఆరోగ్యంగా ఉంటుంది. గర్భవతులకు ఆకుకూరలు పండ్లు పాలు గుడ్లు పోషకమైన ఆహారాలు తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి మాట్లాడటం జరిగింది. ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ సున్నా నుంచి ఆరు సంవత్సరాల పిల్లలగురించే వయసుకు తగ్గ బరువు వయసు ఎత్తు ఎత్తుతగ్గుల గురించి వివరించడం జరిగింది. అంగన్వాడి స్కూల్లో ఇచ్చే పోషణ తప్పక పాటించి గర్భవతులు ఆరోగ్యవంతులు గా ఉండాలని అదేవిధంగా సీజనల్ లో దొరికే పండ్లని తప్పనిసరిగా గర్భవతులు తీసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సి హెచ్ కృపమ్మ, ఎస్. సుబ్బరత్తమ్మ, సి హెచ్ సుధారాణి, బి.లక్ష్మి, ఆశ వర్కర్లు సుభాషిణి,బాలవాణి, ఆయలు పోలమ్మ, ఆది లక్ష్మి, నారాయణమ్మ, అది లక్ష్మి గ్రామంలో బాలింతలు గర్భవతులు పిల్లలు పాల్గొనడం జరిగింది.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి తలమానికంగా నిలిచిన యోధుడు డా.బిఆర్ అంబేడ్కర్

- అంబేద్కర్ కలలుగన్న రాజ్యాధికారాన్ని సాధించుకుందాం
- దరిమడుగులో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుక



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్ 15):నవభారత రాజ్యాంగ నిర్మాత,న్యాయ కోవిదుడు, ఆర్థికవేత్త, ప్రపంచ జ్ఞానీ భారత దేశ దిక్సూచి,భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు దరిమడుగు గ్రామం నందు గ్రామస్తుల ఆహ్వానం మేరకు మాల మహానాడు ఐక్యవేదిక ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి నందం శేఖర్, బహుజన సైన్యం అధ్యక్షులు జనుమాల నాగయ్య, మాల మహానాడు నియోజకవర్గం ఇంచార్జి బిల్లా ఇజ్రాయల్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ కాటమాల రాహుల్, టూ టౌన్ ఎస్ఐ డాక్టర్ రాజమోహన్ రావు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల బాబు హాజరై,అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ కాటమాల రాహుల్ మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి దేశ దిక్సూచిలా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ ప్రతి ఒక్కరి అభివృద్ధి కోసం, ప్రత్యేకంగా మహిళల అభ్యున్నతి కోసం రాజ్యాంగంలో అనేక హక్కులను పొందుపరిచారు అని తెలిపారు.బడుగు బలహీన వర్గాల ఎదుర్కొంటున్న సమస్యలు అంటరానితనాన్ని రూపుమాపడానికి నిరంతరం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు.టూ టౌన్ ఎస్ఐ డాక్టర్ రాజమోహన్ రావు మాట్లాడుతూ నిమ్న జాతులు అభివృద్ధి చెందాలంటే అది ఒక్క విద్యతోనే సాధ్యమవుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరు కచ్చితంగా విద్యను అభ్యసించి సమాజంలో గౌరవ మర్యాదలు సంపాదించుకోవాలని కోరారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన జీవితాలను బాగు చేయడానికి రాసిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు చదివి అందులో పొందుపరిచిన హక్కులను తెలుసుకోవాలని తెలిపారు. మాలమహానాడు ఐక్యవేదిక ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి నందం శేఖర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు ఐకమత్యంతోనే బహుజన రాజ్యాధికారం సాధ్యమవుతుందని తెలిపారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలు కన్నా బహుజన రాజ్యాధికారాన్ని సాధించుటకు ప్రతి ఒక్కరు కంకణం కట్టుకోవాలని తెలిపారు.చింతగుంట్ల బాబు మాట్లాడుతూ మతం ఉచ్చులో కాకుండా మనిషిని మనిషిగా చూడాలనే ఆయన నినాదాన్ని ముందుకు తీసుకుపోవాలని తెలిపారు. నేటి తరం యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోని ఆయన చూపిన మార్గం లో నడవాలని కోరారు.అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని సూచించారు.అనంతరం బహుజనులందరికీ ప్రేమ విందును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో టీచర్ ఎర్రయ్య, గద్దె కాశయ్య, ఓబినబోయిన రామాంజనేయులు, మంచే ఏలియా, నూతలపాటి రాజు, దార్ల రత్నకుమార్, కల్వకుంట్ల అబ్రహం, నారాయణ రావు, రామాంజనేయులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు



**– ఎస్ఐ రాజమోహన్ రావు**

అగ్ని న్యూస్, మార్కాపురం (ఏప్రిల్ 15): బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని 2వ పట్టణ ఎస్ఐ డాక్టర్ రాజమోహన్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమీప ప్రాంతాల్లో జరిగే సంఘటనలు పరిశీలించాలని కోరారు. ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్నా, అల్లర్లు చేస్తున్నా, మహిళలను వేధిస్తున్న వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)